WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : గురువారం, 23 మే 2024

సంపుటి: 14, సంచిక: 48, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

తిరుపతిలో... గోవిందరాజస్వామి

## బ్రహ్మోత్సవాలు

సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం 02



సోరెన్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ 02



# పరారీలో... ఎమ్మెల్యే పిన్నెల్లి

## ఏడేళ్ల జైలు ఖాయం అన్న సిఇవో ముఖేశ్ కుమార్ మీనా



పిన్నెల్లి అరెస్టుకు రెండు రాష్ట్రాల పోలీసుల గాలింపు

10 సెక్షన్ల కింద కేసులు నమోదు

పోలీసుల అదుపులో పిన్నెల్లి కారు డ్రైవర్

సంగారెడ్డి జిల్లాలో కారు గుర్తింపు

ఈవీఎంలు ధ్వంసం చేసినా డేటా భద్రం

కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించాం

**అమరావతి మే 22(నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ లో పోలింగ్ రోజున మొత్తం తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంస మయ్యాయి. మాచర్లలో ఏడు ఘటనలు చోటుచేసుకున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉంది. దీంతో కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారు. 20న రెంటచింతల ఎస్ఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. మొదటి నిందితుడిగా పిన్నెల్లిని పేర్కొన్నారు. 10 సెక్షన్ల కింద పిన్నెల్లి పై కేసులు పెట్టారు. ఏడేళ్ల వరకూ శిక్షలు పడే అవకాశం ఉంది. ఆయనను అరెస్టు చేయడానికి పోలీసు బృందాలు వెళ్లాయి. మిగతా చోట్ల కూడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నాం. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదు. ఈ ఘటన నమోదు అయిన సమయంలో ఈసీ ఆదేశాలతో బదిలీలు జరిగాయి. ఈవీఎం ధ్వంసం ఘటనలో మేమేవిరీ దాచిపెట్టలేదు. ఘటన జరిగిన మరుసటి రోజే ఆధారాలను పోలీసులకు అప్పగించాం అని సీఈవో మిగతా2లో..







# తెలుగు ప్రజలు బాగుండాలి

శ్రీవారి సేవలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కులు

రంగనాయక మండపంలో వేదాశీర్వచనం




తిరుమల మే 22(నిఘా న్యూస్): తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారికి మెక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారి హరీంద్రనాథ్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రేవంత్ రెడ్డి ఉదయం శ్రీవారికి తన మనవడి పుట్టువెంట్రుకల మెక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన మిగతా2లో..

ఆరోగ్యశ్రీకి

# 203 కోట్లు విడుదల

1500 కోట్ల బకాయిలు చెల్లించకుంటే సేవలు నిలిపివేస్తామని ప్రకటించిన ఆశా



అమరావతి మే 22(నిఘా న్యూస్): నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులు విడుదల చేసినట్టు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ వెల్లడించింది. ప్రస్తుతం రూ.203 కోట్లు విడుదల చేశామని, పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని తెలిపింది. ఆరోగ్యశ్రీ సేవలకు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించామని ట్రస్ట్ వెల్లడించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై మిగతా2లో..

## ప్రజ్వల్ వెంటనే స్వదేశానికి రండి

చట్టబద్ధంగా కేసులు ఎదుర్కోవాలి

మాజీ సిఎం కుమారస్వామి వినతి



బెంగళూరు మే 22(నిఘా న్యూస్) వీలైనంత త్వరగా భారత్‌కు వచ్చి పోలీసులకు లొంగిపోవాలని లైంగిక దౌర్జన్యాల కేసులో కీలక నిందితుడు, ఎంపీ ప్రజ్వల్‌కు మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. విదేశాల నుంచి వచ్చి విచారణను ఎదుర్కోవాలని కోరారు. ప్రజ్వల్ రేవణ్ణపై ఆరోపణల విషయంలో తమ పార్టీకి, భాజపాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని మిగతా2లో..

ఐదు రోజుల్లోనే... రైతు ఖాతాల్లో

# నగదు జమ

బిఆర్ఎస్ ప్రభుత్వం కన్నా మెరుగ్గా కొనుగోళ్లు

ఇప్పుడు ధైర్యంగా పంటలు అమ్ముకుంటున్నారు

సన్న ధాన్యం ప్రోత్సాహం కోసమే 500 బోనస్

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్ మే 22(నిఘా న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ధాన్యం సేకరణ వేయి పాళ్లునయమని, ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసామని, చురుకుగా కొనుగోళ్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి మిగతా2లో..



టీఎస్ ఆర్టీసీ ఇకనుండి... టిజిఎస్ ఆర్టీసీగా

# మార్పు

హైదరాబాద్ మే 22(నిఘా న్యూస్): తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగగా ప్రస్తుతం టీజీఎస్ ఆర్టీసీగా మారింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి మిగతా2లో..

కాంగ్రెస్ గెలిస్తే...

# ఉగ్రవాదులకు బిరియాని

విపక్ష కూటమి క్యాన్సర్ కన్నా డేంజర్

యూపి ప్రచారంలో ప్రధాని మోడీ హెచ్చరిక



**లక్నో,మే 22 (నిఘా న్యూస్):** ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే జనధన్ బ్యాంక్ ఖాతాలు మూసి వేసి అందులోని నగదు లాగేసుకొంటాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించానని తెలిపారు. బుధవారం ఉత్తరప్రదేశ్ లోని శ్రావస్థిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశాయి. ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చానన్నారు. అదే ప్రతిపక్షం అధికారంలోకి వస్తే మాత్రం ఆ యా గ్రామాలన్నీ విద్యుత్ కోతల ద్వారా చీకటిలోకి నెట్టేస్తాయని విమర్శించారు. ఇక ప్రతీ ఇంటికి తాను కుళాయి ద్వారా నీళ్లు అందించానని గుర్తు చేశారు. అయితే ఇంటికి దూరంగా నీటి కుళాయిలు ఏర్పాటు చేయ గల నైపుణ్యంలో ప్రతిపక్షాలు పేరు సంపాదించాయని చెప్పారు. ఇక 4 కోట్ల మంది పేద ప్రజలకు కోసం నిర్మించిన ఇళ్లు. ఎస్పీ, కాంగ్రెస్ పార్టీ మిగతా2లో..

తెల్లారి లేస్తే... బూతులు తిట్టుడు

# వెకిలి పనులు

కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు

ఒకసారి ఓడిపోతే మోసం చేసినోడిది తప్పు

రెండవసారి ఓడిపోతే మీదే తప్పు అని ప్రజలను నిలదీసిన కేటీఆర్



నర్సంపేట మే 22(నిఘా న్యూస్): మా ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు దూర మయ్యాం. ప్రభుత్వ మిగతా2లో..

తెలంగాణలో ఎంత ధాన్యం పండినా...

# ఏ రకం అయినా కేంద్రం కొంటుంది

బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం


ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే

ధాన్యం సేకరణకు కేంద్రం సిద్దంగా ఉంది

మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ మే 22(నిఘా న్యూస్): రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు మిగతా2లో..



# హైకోర్టు తీర్పును అంగీకరించబోము

02

మమత సర్కార్ 2010 తరవాత జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్ల రద్దు

కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు

## తెలుగు ప్రజలు బాగుండాలి

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందేశారు. తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు. సాంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టెవెంటుకలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో నీటి సమస్యలు తీరాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు. తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

## ఆరోగ్యశ్రీకి 203 కోట్లు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య మంగళవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో బుధవారం నుంచి తమ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన ఆసుపత్రుల్లో రోగులకు చికిత్స అందించడాన్ని నిలిపివేయనున్నట్లు ఆశా స్పష్టం చేసింది. గత ఆగస్టు నుంచి బకాయిపడిన రూ.1,500 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించకుంటే ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ఆశా ప్రకటించిన నేపథ్యంలో అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ లక్ష్మీశా మంగళవారం రాత్రి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల కోసం చర్యలు తీసుకుంటుందని సీఈఓ చెప్పారు. గతంలోనూ ఇలాగే చెప్పినప్పటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదని ప్రతినిధులు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులకు నిర్దిష్టమైన చర్యలు కనిపించనందున బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య బీమా కింద కొత్త కేసులను తీసుకునేది లేదని ఆశా యాక్టింగ్ ప్రెసిడెంట్ వై.రమేష్, ప్రధాన కార్యదర్శి సి.అవినాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన ప్రభుత్వం తాత్కాలికంగా రూ.203 కోట్లు విడుదల చేసింది.

## ప్రజ్వల్ వెంటనే స్వదేశానికి రండి

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ముఖ్యమంత్రి అన్నారు. ఈ కేసుకు పొత్తుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చెప్పారు. ప్రజ్వల్ ఏప్రిల్ 27న దౌత్యపరమైన పాస్‌పోర్టుతో జర్మనీకి వెళ్లినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హాసన్ నియోజకవర్గ ఎన్నికలు జరిగిన మరునాడు విదేశాలకు వెళ్లిన ప్రజ్వల్ ఇంకా పరారీలోనే ఉన్నారు. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్మెల్యే రేవణ్ణపై లైంగిక ఆరోపణల నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. ఈ కేసు విచారణకు హాజరుకావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. అందుకు వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం ఆయనపై లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది. దీంతో ప్రజ్వల్ దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది. ప్రజ్వల్‌ను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారా అని విలేఖరి అడిగిన ప్రశ్నకు కుమారస్వామి మాట్లాడుతూ అతడు కర్ణాటకలో ఉన్నప్పుడే నా దగ్గరికి ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు విదేశాల్లో ఉండి నాతో మాట్లాడతాడా. ఇప్పటికే నాపైనా, హెచ్‌డీ దేవేగౌడపైన గౌరవం ఉంటే 48 గంటల్లోగా పోలీసుల ముందు లొంగిపోవాలని, విచారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశాను. ఇప్పటికైనా లొంగిపోవాలని మళ్లీ ప్రజ్వల్‌ను కోరుతున్నాను. నా మాటను గౌరవించి ప్రజ్వల్ తిరిగి వస్తాడని ఆశిస్తున్నాను. ప్రస్తుతం ప్రజ్వల్ ఎక్కడ ఉన్నాడో అతడి తండ్రి హెచ్‌డీ రేవణ్ణకు కూడా తెలియదు. ఎవరితోనూ కాంటాక్ట్‌లో లేడు. కొందరు న్యాయవాదుల సలహాతో విదేశాలకు వెళ్లాడని తెలిసిందని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజ్వల్ ఎవరికీ చెప్పకుండా విదేశాలకు వెళ్లాడని తెలిపారు. ఒక వారంలో వచ్చి విచారణకు హాజరవుతానని ప్రకటించిన అనంతరం అతనిపై అత్యాచారం కేసు నమోదు చేయడంతో భారత్‌కు వచ్చేందుకు వెనకడుగువేసి ఉండవచ్చని పేర్కొన్నారు. కొందరు వ్యాపారవేత్తలు ప్రజ్వల్‌కు సహాయం చేస్తున్నారనే వార్తలపై కుమారస్వామి స్పందిస్తూ తనకు ఆ విషయం గురించి తెలియదన్నారు. తమ కష్టాలు పంచుకోవడానికి ప్రజలు తప్ప తన వద్దకు ఏ వ్యాపారవేత్త రారని అన్నారు. ఇలాంటి కేసులతో దేవెగౌడ కుటుంబాన్ని రాజకీయంగా అంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు.

## హైకోర్టు తీర్పును అంగీకరించబోము



**కోల్‌కతా మే 22(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో 26వేల మంది టీచర్ల ఉద్యోగాలు రద్దు చేసిన కలకత్తా హైకోర్టు బుధవారం మరో సంచలన తీర్పు వెలువరించింది. ఓబీసీలో పలు క్లాసులను కొట్టివేసింది. 2010 తర్వాత నుంచి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఓబీసీ ధ్రువపత్రాలను రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. 2012 నాటి పశ్చిమ బెంగాల్ వెనకబడిన వర్గాల చట్టంలోని కొన్ని నిబంధనలు చట్టవిరుద్ధంగా ఉన్నాయంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం. 201012 మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీ వర్గీకరణలుగా పేర్కొన్న 42 క్లాసులను కొట్టివేస్తున్నట్లు వెల్లడించింది. ఆ వర్గీకరణలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని స్పష్టంచేసింది. అందువల్ల 2010 తర్వాత ఈ క్లాసుల కింద జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లన్నింటిని రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. 1993 నాటి వెనకబడిన వర్గాల చట్టానికి అనుగుణంగా కొత్త ఓబీసీ జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అయితే, ఈ క్లాసులతో జారీ అయిన ఓబీసీ ధ్రువపత్రాలతో ఇప్పటికే ప్రయోజనాలు పొందుతున్నవారు, ఆ రిజర్వేషన్ల కింద ఉద్యోగాలు చేస్తున్నవారిపై ఈ తీర్పు ఎలాంటి ప్రభావం చూపదని న్యాయస్థానం వెల్లడించింది. 1993లో చేసిన చట్టానికి విరుద్ధంగా పత్రాలు జారీ చేశారని న్యాయమూర్తులు తపబ్రత చక్రవర్తి, రాజశేఖర్ మంతాతో కూడిన హైకోర్టు ధర్మాసనం తమ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, తమ ఉత్తర్వుల ప్రభావం ఇప్పటికే ఉద్యోగాలు, పథకాల లబ్ధి పొందిన వారిపై ఎటువంటి ప్రభావం చూపవని తెలిపింది. 2010కి ముందు 66 తరగతులుగా క్లాసిఫై చేసిన ఓబీసీల జోలికి తాము వెళ్లడం లేదని, పిటిషన్‌లో వాటిని సవాలు చేయలేదని ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసంతృప్తి వ్యక్తంచేశారు. దీన్ని తాము అంగీకరించబోమని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించి బిల్లు తీసుకొచ్చాం. రాజ్యాంగానికి లోబడి తీసుకొచ్చిన ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. ఇప్పుడు భాజపా కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి దీన్ని నిలిపివేయాలని కుట్ర పన్నింది. ఈ తీర్పును మేం అంగీకరింబోం. ఓబీసీ రిజర్వేషన్లు కొనసాగుతాయని దీదీ స్పష్టంచేశారు.

# తిరుపతిలో... గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

### సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం



**తిరుపతి మే 22(నిఘా న్యూస్):** తిరుపతి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గోవిందరాజస్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహన సేవ కొనసాగింది. ఉదయం శ్రీభు సమేత గోవిందరాజస్వామివారికి స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, చందనంతో అభిషేకం చేశారు. వాహన సేవలో తిరుమలపెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ మోహన్ రావు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గురువారం రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నామని, ఉదయం 6.35 గంటల నుంచి స్వామివారు రథంపై, రాత్రి 7 గంటలకు అశ్వవాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. ఇదిలావుంటే తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 22 నుంచి 24 వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150 చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7 .30 నుంచి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరిస్తు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న ఉదయం 7.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గణెళిశ్ పాల్గొన్నారు.

# తెల్లారి లేస్తే... బూతులు తిట్టుడు వెకిలి పనులు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యాం. ఇలా చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. నాకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. రైతు భరోసా 15 వేలు ఇస్తా.. భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికాడు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని అన్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు. రెండోసారి కూడా వాడి చేతిలో మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ



ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీరి ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది వీరేరే వీరిరు కూడా మళ్లీ మోసపోతారా..? లేదా మేల్కొని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి అవకాశం ఇస్తారా..? ఆలోచించుకోవాలి. బీఆర్ఎస్ తరపున రాకేశ్ రెడ్డికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టారని అన్నారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా, బ్లాక్ మెయిలర్ ఉండాలనా ఆలోచించండి. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరపున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటదని అన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటదని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో వీరిరు రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది వీరేరే. నోటిఫికేషన్లు ఇవ్వకపోయిన పట్టభద్రులు ఓటేశారు అని ప్రభుత్వం అనుకుంటది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వక పోయినా మాకు ఓటేశారు అనుకుంటారు. ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది. మళ్లీ వాళ్లకు ఓటేస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేయరా ఆలోచించండి. పదేండ్లలో తెలంగాణలో ఎంతో ప్రగతి సాధించాం. కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. ఐటీ ఎగుమతులు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

# ఐదు రోజుల్లోనే... రైతు ఖాతాల్లో నగదు జమ

(మొదటిపేజీ తరువాయి)

అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్న బియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసామని, ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సవిరీక్ష చేయిస్తున్నా మన్నారు. తరుగు, తాలు పేరుతో కోతలు లేవు. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి చెప్పారని అన్నారు. దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ధి చేకూర్చామన్నారు. రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతోందని, గతంలో 45 రోజులు పెట్టేదన్నారు. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నాడని, కేసీఆర్ ప్రభుత్వంలో ఫసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేదన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోందన్నారు. అంతే గాక, ఇక ముందు ఏ ఒక్క రైతు కూడా ఇలా నష్టపోకుండా, ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి పంట భీమా పథకాన్ని మూడు వేల కోట్లు వెచ్చించి వానాకాలం నుండి అమలు చేస్తున్నామన్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పల వీరీద రైతులు గుండె పగిలి చనిపోయారు. కానీ మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు. అందుకే మనం దొడ్డు వడ్లు అమ్ముకొనుడెంది, సన్న వడ్లు కొనుక్కునుడేంది. మనమే మనకు అవసరమైనంత సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. నాట్లేసుకునే సమయం దగ్గర పడుతుంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఈ స్కీమును ప్రవేశపెట్టాం. భవిష్యత్తులో దొడ్డు వడ్లకు కూడా ఈ స్కీములు వర్తింప చేస్తాము. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేక పోయినా మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. అన్నదాతలార ఆలోచించండి ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా కెసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హావిరీలను నిలబెట్టుకుంటాం. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హావిరీల అమలు పక్రియను ప్రారంభిస్తామని చెప్పాము. ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హావిరీలను పూర్తి చేసి తీరుతాం. లేకుంటే ఓట్లే అడగం, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రకటనలు ఆపుకోవాలని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు.

### తెలంగాణలో ఎంత ధాన్యం పండినా...

# ఏ రకం అయినా కేంద్రం కొంటుంది

(మొదటిపేజీ తరువాయి)

ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన విలేఖరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్ యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో రెండు నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి వీరికు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### టీఎస్ ఆర్టీసీ ఇకనుండి...

## టిజిఎస్ ఆర్టీసీగా మార్పు

(మొదటిపేజీ తరువాయి)

బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే...
## ఉగ్రవాదులకు బిరియాని



(మొదటిపేజీ తరువాయి)

నాయకులు వాళ్ల ఓటు బ్యాంక్‌కు కట్టబెడతారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేసినా దానికి విరుద్ధంగా చేయడం ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రత్యేకత అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే.. ప్రస్తుతం జైల్లో ఉన్న తీవ్రవాదులందరని.. ప్రధానమంత్రి తన నివాసంలో బిర్యానీ తినేందుకు ఆహ్వానిస్తారన్నారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యంగ్య బాణాలు సంధించారు.

వీరిద్దరు పాల్గొంటున్న బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చిన కొన్ని వీడియోలను తాను చూశానని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సభలకు హాజరయ్యేందుకు ఈ రెండు పార్టీలు ప్రజలకు నగదు పంచి పెడుతున్నాయని.. అందుకే వారంతా వస్తున్నారని మోదీ విమర్శించారు. ప్రజలకు నగదు ఇవ్వకుండా ర్యాలీలకు తీసుకు రావాలని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నేతలకు ప్రధాని మోదీ సూచించారు. అయితే వాళ్ల పరిస్థితి ఇలా ఉంటే.. వారు వీరి కోసం ఏం పని చేస్తారంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అలాగే విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకారి అని, అది వ్యాపిస్తే దేశాన్నే నాశనం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయన్నారు. ఇవి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులన్నారు. మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇళ్ళు ఇచ్చారని, ఇప్పుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇళ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని విమర్శించారు. మోడీ ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకట్లోకి తీసుకువెళతాయన్నారు.

## పరారీలో... ఎమ్మెల్యే పిన్నెల్లి

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను సిగ్గుమాలిన చర్యగా ఈసీ పేర్కొంది. ఇలాంటి ఘటనలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో వైఫల్యంగా ఈసీ దీనిని గుర్తించిందని సీఈవో తెలిపారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు ఏడు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. రాష్ట్ర ఎన్నికల అధికారికి నోటీసులు పంపింది. ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనపై వెంటనే వివరణ ఇవ్వాలని, అలాగే ఈ ఘటనపై ఎమ్మెల్యే పిన్నెల్లి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే ఈ ఘటనపై సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక ఇవ్వాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణిస్తూ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయకుండా కఠినంగా వ్యవహరించాలని ఈసీ ఆదేశించింది.

## సోరెన్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

**రాంచీ మే 22 (నిఘా న్యూస్):** జార్కండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్‌కు షాక్ తగిలింది. లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ దాఖలు చేయాలని కోరుతూ హేమంత్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. ట్రయల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి మధ్యంతర బెయిల్ ఎలా మంజూరు చేయగలమని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. సోరేన్‌కు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది.

## మోడీ ప్రధాని కావాలని బిజెపి నేతల పూజలు



**ఉప్పల్, మే 22 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 సీట్లు సాధించాలని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిని పదవిని చేపట్టాలని, ఈటల అత్యధిక మెజారిటీని సాధించి పార్లమెంటులో అడిగిడాలని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రెండు అంకెల స్థానాలను కైవసం చేసుకోవాలని శ్రీశైలంలో భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ డివిజన్ నాయకులు పాల్వంచ విట్టల్, సంఘీ స్వామి యాదవ్, విద్యాసాగర్, శామీర్పేట చంద్రయ్య, మాధవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పైడిపాయల సాయిలు, బసాపతి చంద్రశేఖర్, దర్గా కృష్ణ, ఓర్సు శేఖర్, ఆలే నరేందర్, ముత్యాల కృష్ణారెడ్డి, తాటి కంటి కిరణ్, చోటే మియా లక్ష్మీన్, నరసింహా రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులను ఆదుకోండి: ఏఐటియుసి





**ఖమ్మం, మే 22 (నిఘా న్యూస్):** నగరంలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయానికి చిరువ్యాపారులు–నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో బి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన చిరు వ్యాపారుల సమావేశంలో మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ రంగం విస్తరించిన తర్వాత చిరు వ్యాపారులకు జీవనోపాధి కరువవుతుందన్నారు. చిరు వ్యాపారులకు ఎటువంటి హామీ లేకుండా ప్రభుత్వమే –బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు అందజేయాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. చిరు వ్యాపారుల కుటుంబాలను సిపిఐ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో చిరు వ్యాపారుల సంఘం నాయకులు యూసఫ్, షాహబాద్, కరంసింగ్, కామేష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



**నిర్మల్, మే 22 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్, మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ శిరీష బుధవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని మైక్రో ఫైలేరియా స్లైడ్లను పరిశీలించారు. మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## రేపటి నుండి చెన్నకేశవ స్వామి జాతర



**వలిగొండ, మే 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు గ్రామంలో ఈనెల 24వ తేదీన శుక్రవారం జరుగు శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు అదేవిధంగా దుర్గ మాత పండుగకి మన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచు పోలేపాక చెమ్మయ్య మాజీ ఎంపీటీసీ బై కాని ముత్యాలు గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆవుల సత్యనారాయణ జక్కిడి నర్సిరెడ్డి మండల ముదిరాజు సంఘం అధ్యక్షులు బండి రవికుమార్ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎలిమినేటి సంతోష్ కుమార్ తుమ్మల కరుణాకర్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభా చాటిన విద్యార్థులు



**హబ్సిగూడ, మే 22 (నిఘా న్యూస్):** గోవాలో ఆర్గనైజర్ సాయి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గోవా మెగా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్–2024 లో జరిగిన టోర్నమెంట్ లో తెలంగాణా నుండి హబ్సిగూడకు చెందిన కెడిర్ బ్లిట్స్ టైక్వాండో అకాడమీ స్టూడెంట్స్ కట్టస్ మరియు కొమ్ముతే విభాగంలో 5 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్ సాధించారు. ముఖ్యఅతిథిగా కరాటే లెజెండ్, సినీ హీరో సుమన్ పాల్గొని బహుమతులు అందజేశారు. సీనియర్ మాస్టర్ దయాకర్, సురేష్ మాస్టర్, వేణు మాస్టర్, రాజు మాస్టర్ శిక్షణ ఇవ్వడంలో మెడల్స్ సాధించారు.

# విత్తనాలు ఎరువుల కొరత లేదు

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




**సిరిసిల్ల, మే 22 (నిఘా న్యూస్):** ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ సాగు పై వ్యవసాయ అధికారులు, పోలీసులు, డీలర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి 1,82,000 ఎకరాలు, 50 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపు నిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మార్క్ ఫెడ్ డీఎం దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల గొంతుక డిబిఎఫ్



### మే 30న రాష్ట్ర మహాసభలు
### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

**హైదరాబాద్, మే 22 (నిఘా న్యూస్):** ఈ నెల 30 వ తారీఖున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ కోరారు. బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని 40వ డివిజన్ ఉర్సు కరీమాబాద్ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1995 వ సంవత్సరంలో ఏర్పడిన దళిత బహుజన ఫ్రంట్ గత 30 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో దళితులు,బహుజనులు, పీడిత, తాడిత మహిళా,మైనారిటీ అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తూ ఆయా వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో పీడిత వర్గాలు ఎదుర్కొంటున్న కుల వివక్షత దాడులు, దౌర్జన్యాలు, కుల అసమాన తలు, భూమి సంబంధిత సమస్యలపై పూలే అంబేద్కర్ మొదలగు మహనీయుల మార్గంలో పోరాడుతూ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను గుర్తు చేస్తూ,హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేయడంలో డిబిఎఫ్ పాత్ర మరువలేనిదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి పోలేపాక మల్లేశం,పోలేపాక రాణి, సదిరం లాస్య, చిపురు సరోజన, సాదిక్, సిద్ధార్థ, మెర్సీతదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష




### అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు సమయపాలన పాటించాలి


**నారాయణపేట, మే 22 (నిఘా న్యూస్):** అంగన్ వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు సమయ పాలన పాటించాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. చాలామంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావడం లేదనే ఫిర్యాదులు తన దృష్టి కి వస్తున్నాయని చెప్పారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో పని చేసే అయాలకు వయసు నిర్ధారణ పరీక్షల కోసం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని, 65 సంవత్సరాలు పైబడిన ఆయాలకు జీవో ప్రకారం రిటైర్ మెంట్ ప్రకటించాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తగ్గుతోందని,సంఖ్యను పెంచేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నించాలని ఆయన సూచించారు. సూపర్ వైజర్లు రోజుకు రెండు కేంద్రాలను చెక్ చేయాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు లెక్కల్లో తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. కేంద్రాలకు బాలామృతం ప్లస్ సరఫరా అవుతోందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బాలామృతం ప్లస్ కేంద్రాలకు సరఫరా కాకపోతే మీరేం చేస్తున్నారని డీ డబ్ల్యు ఓ నరసింహారావును ప్రశ్నించారు. పోషణ్ అభియాన్ అటెండెన్స్ ఎవరు వేస్తున్నారని, తప్పులు జరగకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఆదేశించారు. నర్వ మండలంలో ఎన్ని కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి ఎన్ని కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని నర్వ సూపర్ వైజర్ ను అడిగి తెలుసుకున్నారు.

# ఎక్సైజ్ పేరుతో... ఇళ్లల్లో సోదాలు చేస్తున్న ప్రైవేటు వ్యక్తులు

- వైన్ షాపులో దొరకని మద్యం బెల్ట్ షాపుల్లో దొరుకుతుంది
- ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్మకం





**పాలేరు, మే 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏ ఆసరాగా భావించిన వైన్స్ నిర్వాహకులు దూకుడు పెంచారు. సిండికేట్ గా మారి ఎన్నికల కోడ్ బేఖాతరు నియమావళిని చేస్తూ అక్రమంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం ప్రియుల జేబులకు చిల్లులు వేస్తూ వైన్స్ నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు. ఈ ఆక్రమ మద్యం సరఫరాను అరికట్టాల్సిన ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్లు ఉండి చూడలేక పోవడంతో మద్యం మాఫియా దండుకుంటుంది. తిరుమలాయపాలెం మండలంలో గత ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం ఐదు వైన్ షాపులను మంజూరు చేసింది. వీటిలో బెల్ట్ షాపులకు గాను మూడు షాపుల్లో మాత్రమే కౌంటర్లు తెరిచి విక్రయాలు జరుపుతూ మిగిలిన రెండు కౌంటర్లలో మద్యాన్ని బెల్ట్ షాపులకు విక్రయిస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో క్వార్టర్, బీరు పై ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధర కంటే 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ అన్ని రకాల మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. వైన్ షాపుల వద్దకు వచ్చే మద్యం ప్రియులకు మాత్రం వారు కోరిన మద్యం ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నారు. ఒకవేళ కోరిన మద్యం కావాలంటే బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సిందే. ఈ బెల్ట్ షాపుల్లో కోరిన మద్యం కోసం అధికంగా 30 రూపాయలు చెల్లించాల్సిందే. మద్యం వ్యాపారులు, బెల్ట్ షాపు నిర్వాహకులతో కుమ్మక్కై నెలసరి మామూళ్లు వసూలు చేస్తూ ఎక్సైజ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితిలో ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఏగల్లిలో చూసిన బెల్ట్ షాపులు బార్ లను తలపించేలా దర్శనమిస్తున్నాయి. గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయం అనే తేడా లేకుండా రాత్రింబవళ్ళు బెల్ట్ షాపులు జోరుగా నడుస్తున్నాయి. ఈ బెల్ట్ పాపుల్లో పాఠశాలకి వెళ్ళే మైనర్ లకి కూడా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కి రాష్ట్రీయ రహదారి వెంబడి వైన్స్, బెల్ట్ షాపులను ఏర్పాటు చేసిన కూడా ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దమ్మాయి గూడెంలో వైన్స్ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి రహదారి సమీపంలో వైన్ షాపులను నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయం. ఎక్సైజ్ అధికారుల మంటూ గృహాలలో సోదాలు చేస్తున్న ప్రవేట్ వ్యక్తులు మద్యం వ్యాపారుల వద్ద పనిచేస్తున్న కొందరు ప్రయివేట్ వ్యక్తులు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పేరుతో గ్రామాల్లోని పలు దుకాణాల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారు. మండలంలోని మేడిదపలీ,బీరోల, సుబ్లేడు, హస్నబాద్, మేకలతండ, రఘునాథపాలెం, జుపెడ,రాజారాం, మరి కొన్ని గ్రామాలలో మేము ఆబ్కారీ అధికారులమంటూ, అక్రమ మద్యం ఉందంటూ మీ గృహాలను సోదాలు చేయాలంటూ ఏకంగా ఇండ్లలో దూరి ఇంట్లో సామాన్లు చల్లా చేదురుగా చేసి వస్తువులను దొంగిలిస్తున్నారటకొందరు దుండగులు,అంతేకాకుండా మహిళలు ఉన్నప్పుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, మరికొన్ని చోట్ల అర్ధరాత్రి సమయాలలో దారులు కాపుకాస్తూ అటుగా వస్తున్న వాహనాలను ఆపి వారిపై దాడులు చేసి వారి వద్ద ఉన్న సొమ్మును దౌర్జన్యంగా లాక్కొని పారిపోతున్నరనే ఆరోపణలు కూడా మండలంలోని కొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అసలు అధికారులు ఎవరో, నకిలీ ఎవరో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారట ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులు చేయాల్సిన పనులను ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, ఎన్ని కల అధికారి స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని బెల్ట్ షాపులని అరికట్టా లని పలు ప్రజా సంఘాల నాయకులు, మహిళలు కోరారు.



టీఎస్ ఈ సెట్ ఫలితాల్లో నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి కాకునూరి సాయి గణేష్ కు ట్రిపుల్ ఈ విభాగంలో 20వ ర్యాంకు సాధించారని, సివిల్ ఇంజనీరింగ్ లో గోగు హేమంత్ 142 వ ర్యాంకు సాధించారు. హైదరాబాద్ లో ఈ నెల 20 వ తేదీన విద్యా శాఖ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయడం జరిగిందని, విద్యార్థులు కష్టపడి చదివితే మంచి విజయాలు సాధించి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య కోరారు.

*–నాగార్జునసాగర్, మే 22 (నిఘా న్యూస్):*

## లక్ష్మి దేవమ్మను పరామర్శించిన సిపిఎం నేతలు



**రామంతపూర్, మే 22 (నిఘా న్యూస్):** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు ఫ్రీడమ్ ఫైటర్ ఎం వి శ్రీహరి సతీమణి లక్ష్మీ దేవమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైనారు.గోకుల్ నగర్ లో సిపిఎం నాయకులు వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్ రావు మాట్లాడుతూ లక్ష్మీ దేవమ్మ త్వరగా కోలుకోవాలని తెలిపారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని వారు ఆశాభావం వ్యక్తపరిచారు. సిపిఎం పార్టీలో ఐద్వా సంఘంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం కార్యదర్శివర్గ సభ్యులు జే చంద్రశేఖర్, ఏం వినోద ఉప్పల్ సిపిఎం పార్టీ నాయకులు జె.వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులను ఆదుకోండి: ఏఐటియుసి



**ఖమ్మం, మే 22 (నిఘా న్యూస్):** నగరంలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయానికి చిరువ్యాపారులు –నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో బి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన చిరు వ్యాపారుల సమావేశంలో మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ రంగం విస్తరించిన తర్వాత చిరు వ్యాపారులకుజీవనోపాధి కరువవుతుందన్నారు. చిరు వ్యాపారులకు ఎటువంటి హామీ లేకుండా ప్రభుత్వమే –బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు అందజేయాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. చిరు వ్యాపారుల కుటుంబాలను సిపిఐ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో చిరు వ్యాపారుల సంఘం నాయకులు యూసఫ్, షాహబాద్, కరంసింగ్, కామేష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడిపల్లి, మే 22 (నిఘా న్యూస్):** విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నా చెట్ల కొమ్మలను కత్తిరించుట కోసం గురువారం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని 33/11 కె వి సబ్ స్టేషన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీ, సుప్రభాత్ కాలనీ, దివ్య నగర్ కాలనీ, ఎం బి ఆర్ కాలనీ,భద్రారెడ్డి కాలనీ, మల్లారెడ్డి జూనియర్ కళాశాల మొదలగు కాలనీలలో విద్యుత్కి అంతరాయం ఉంటుందని ఎ ఈ సత్యనారాయణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, మే 22 (నిఘా న్యూస్):** కారేపల్లిమండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోరపాక శ్రీను పచ్చిపాల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ సెట్ రామ్, రెడ్డబోయిన జగ్గయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు వచ్చి పార్టీలో జాయిన్ అయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వరంగల్ నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కార్యకర్తలు నాయకులు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రాజు రామ్మూర్తి నాయక్, దుగ్గినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి మిత్రుల చేయూత



**వలిగొండ, మే 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన బొడ్డుపల్లి నర్సింహా ప్రభుత్వ ఉద్యోగంలో ప్రిన్స్ పల్ గా కొంతకాలం పనిచేసి గుండెపోటుతో ఎలక్షన్ డ్యూటీ లో కన్నుమూసిన అతని ఇద్దరి చిన్న పిల్లల భవిష్యత్ కోసం తన స్నేహితుడు అయినటువంటిఎలిమినేటి జంగారెడ్డి సహృదయంతో 25 వేల వేలరూపాయలువిరాళంగాఅందజేశారు. ఈ డబ్బు వారి పిల్లల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడాలానే ఉద్దేశ్యంతో ఇచ్చినందుకు తన తోటి సహచరులఆనందంవ్యక్తంచే,భవిష్యత్లో తన అవసరం ఉంటే తప్పక ఆదుకుంటానని ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,కుల పెద్దలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**నాచారం, మే 22 (నిఘా న్యూస్):** రాఘవేంద్ర నగర్ లో సంవత్సరాలుగా ఉన్న ఓపెన్ నాలా వల్ల పక్కనే ఉన్న ఇంటి వారుకి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఇదివరకే రెండు పర్యాయాలు సుమారు పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినను కాంట్రాక్టర్లు ఎవరు కూడా ముందుకు రాలేకపోవడంతో పనులు జరగలేదు. కొత్తగా మరొకసారి సుమారు పది లక్షల రూపాయల వ్యయంతోజలమండలి ద్వారా పనులు ప్రారంభించారు. జరుగుతున్న పనులను కార్పోరేటర్ శాంతి పర్యవేక్షించారు. డ్రైనేజీ పనులు పూర్తికాగానే ఇంకా మిగిలి ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్ డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి,వేముల మారయ్య,ప్రీతి రెడ్డి, రాజబాబు, పెంటయ్య,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

## దేవరుప్పలలో బిఆర్ఎస్ నేతల సమావేశం



**దేవరుప్పుల, మార్చి 22 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్యక్షతన రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పి ఎస్ ఆర్ స్కూల్ ఆవరణలో పట్టభద్రుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయబడునని,ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొనున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు పాల్గొనున్నారని,కావున ఈ సమావేశంలో దేవరుప్పుల మండలం నుండి పట్టభద్రులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డిని గెలిపించండి



**వలిగొండ, మే 22 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ విద్యావంతుల మేధావుల పట్టా బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అభ్యర్థిని గెలిపించాలని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ ధర్మకర్త డాక్టర్ ఎలగందుల రవీందర్ బుధవారం వలిగొండలో నా తోటి ఎల్ ఐ సి ఏజెంటు మిత్రులను కలిసి ప్రచారం చేశారు. ఎనుగుల రాకేష్ రెడ్డి మంచి విద్యావంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుంకోజు చంద్రమౌళి బత్తుల వెంకటేశం మర్ల కుమారు భూపతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, 22 మే (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఐదు నెలలు గడిచిన రైతుల కష్టాలు తీరడం లేదనీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులు సంతోషంతో ఉన్నారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు అందించడం లేదనీ అన్నారు. పడించిన వరి ధాన్యం అకాల వర్షాల వల్ల నేల పాలు కావడంతో రైతుల పరిస్థితి అయోమయంలో ఉందని తెలిపారు. పండించిన పంటలకు 500 బోనస్ కల్పిస్తామని తెలిపి నేటికీ కల్పించలేదని పేర్కొన్నారు. వడ్లు కొనుగులులో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని తెలిపారు.రైతు సమస్య ల్పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తూ ప్రభుత్వం రైతుల కన్నీళ్లు పెట్టిస్తుందని పేర్కొన్నారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తిప్పలు పడుతున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటను కాపాడుకొని కొనుగోలు కేంద్రాలకు బిఅర్ఎస్ ప్రభుత్వం తీసుకొస్తే అక్కడ కూడా రైతులకు నిరాశ కలిగిస్తున్నారని తెలిపారు. ఒక్కో క్వింటాలు ధాన్యానికి మూడు నుంచి ఆరు కిలోల వరకు తరుగు పేరిట కోతలు పెడుతున్నారని పేర్కొన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు లేక వారాల పాటు పడిగాపులు కాస్తున్నరని పేర్కొన్నారు.లారీల కొరతను నివారించి వరి ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని డిమాండ్ చేశారు.ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద తిప్పలు చూసి రైతులు లాభమో నష్టనికే ప్రైవేట్ వ్యాపారులకే ధాన్యం అమ్ము కుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల గోస పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వద్దురా నాయన అని పేర్కొన్నారని తెలిపారు. రైతులను ఆదుకోవడం బిఅర్ఎస్ ప్రభుత్వం ద్వారానే జరుగుతుందని పేర్కొన్నారు.

# వైభవ స్వామి వారి కళ్యాణం



## ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు

**ధర్మపురి, మే 22 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు,మాల ధారణ వేసుకున్న స్వాముల సమక్షంలో జాతరకు వచ్చిన భక్తులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారు.స్వామివారి కళ్యాణానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు నాగరాజు శ్రీనివాసచార్య మహేంద్ర చార్య (భరద్వాజన) వారు నిత్యారాధన చేసి, స్వామివారిని ఊర్లో నుండి ఆలయానికి భాజభజంత్రీలతో, మాలలు వేసుకున్న స్వాములు,భక్తులతో కళ్యాణ వేదికకు ఎదుర్కొని తీసుకువచ్చారు. ధ్వజరోహణానికి అర్చకులు పూజలు నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవ తిరు కళ్యాణ మహోత్సవం అర్చకులు వేద మంత్రములతో నిర్వహించారు. అనంతరం హోమం,హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. గ్రామ పెద్దలు మేన్నేని నర్సింగరావు భక్తులకు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కీ.శే.ఈగం గౌరీ లక్ష్మి నందయ్య గార్ల జ్ఞాపకార్థం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుకుని ఉన్న వారి నివాస గృహాన్ని కీ.శే.సత్యలక్ష్మి, ఈగం పద్మ మురళి,కీ.శే. ఈగం కిషన్ -వరలక్ష్మి మనుమలు, మనమరాళ్ళు బహుమతిగా దేవాలయానికి సమర్పించారు.భువనేశ్వరి ఆర్కెస్ట్రా గడ్డం రమేష్ బృందం కళాకారులు భక్తులను అబ్బురపరిచే పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు,రుప్లనాయక్, గ్రామ మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, బద్దం తిరుపతిరెడ్డి,కోయడ రవీందర్ గౌడ్,మధుకర్ గౌడ్ పూసాల మల్లేష్,ఏదుల్ల అంజయ్య,నోముల రాజు రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటింగ్ విధానాన్ని వివరించిన కలెక్టర్



**భువనగిరి, మే 22 (నిఘా న్యూస్):** ఈనెల 27 వ తేదీన వరంగల్- ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ రోజున ఓటర్లు పూర్తి అవగాహనతో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో కోరారు. ఓటర్లు ఓటు వేసే సందర్భంలో చేయదగినవి, చేయకూడని అంశాలపై ఆయన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలి. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలి. మొదటి ప్రాధాన్యత ఓటు కింద ఒకటవ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుంది. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలి. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలు. బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటవ సంఖ్య ఇవ్వకూడదు. బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, ఓటరు బ్యాలెట్ పేపర్ పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయకూడదు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదు. బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎలక్షన్ లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటనలో కోరారు.

# పాలమూరు యూనివర్సిటీ.. పూర్వ వైస్ ఛాన్సలర్ కు సన్మానం



**ఉస్మానియా యూనివర్సిటీ, మే 22 (నిఘా న్యూస్):** వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌ను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ క్రీడాకారుడు, ఓయూ విద్యార్థి నాయకుడు బాబూలాల్ నేతృత్వంలో పాలమూరు యూనివర్సిటీ వి.సీగా సుమారు మూడు సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి విద్యార్థుల శ్రేయస్సు కోసం యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్ల నిధులను సమకూర్చిన ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను సన్మానించారు. భవిష్యత్తులో రాథోడ్ మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని విద్యార్థి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకుడు డాక్టర్ ప్రేమ్,పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ మధుసూదన్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేంకటేశ్వర రావు ప్రొఫెసర్ రాజేష్ , శ్రీకాంత్ దేవరుప్పుల, సేవ్ ఎడ్యుకేషన్ ఫోరం అధ్యక్షుడు పాలడగు శ్రీనివాస్, విద్యార్థి నాయకులు టీజీవిపి అధ్యక్షుడు సురేష్, అలెగ్జాండర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెంకటప్ప , లంబాడా స్టూడెంట్ అసోసియేషన్ అశోక్ ఫిజికల్ డైరెక్టర్ శ్రావణ్, రీసెర్చ్ స్కాలర్లు సిద్ధార్థ్, పవన్ నవీన్ దేవన్ష్ ,సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మ బాబు అనారోగ్యంతో శుక్రవారం చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి దశదిన కర్మలకు అవసరమైన సరుకులను మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ షేక్ గౌసిద్దీన్ వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు దొంకిన రవీందర్ ఎండి కలియుల్లా ఖాన్ ఎస్ కే అబ్దుల్ వాహీద్ తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమంద నాగరాజు బాలుచంగా నాయకులు హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు జూపల్లి వెంకన్న గోపి రామారావు విజయ్ కొడుదల కృష్ణ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

*-కారేపల్లి, మే 22 (నిఘా న్యూస్):*

# వర్షంతో రోడ్లపై విరిగిపడిన చెట్లు



**లోకేశ్వరం, మే 22 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ,ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు వర్షంతో కాస్తా సేద తీరారు.సాయంత్రం 5గంటల తరువాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం కురిసింది. దీంతో మొక్కజొన్న, జొన్న, నువ్వు, మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ఇటుక బట్టీల కూలీలకు షీ టీం సభ్యుల అవగాహన




**నారాయణపేట, మే 22 (నిఘా న్యూస్):** నారాయణపేట నుండి దామరగిద్ద వెళ్లే మార్గంలో ఉన్న ఇటుక బట్టిల తయారీ కేంద్రం వద్ద ఇటుక బట్టీలు తయారు చేసే ఒరిస్సా కూలీలకు నారాయణపేట జిల్లా షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, విద్యార్థుల చదువు ప్రాముఖ్యత మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ ఇటుక బట్టిలా దగ్గర పని చేసే సమయంలో మహిళలను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, మహిళలను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేసిన, లైంగికంగా వేధించిన జిల్లా షి టీం పోలీసుల నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. తమ పిల్లల్ని చదువులు మాన్పించి కూలీలుగా, బాల కార్మికులుగా పనిచేయించ రాదని వాళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాగా చదివించాలని మహిళలకు సూచించారు.


# ప్రజల పక్షాన ప్రశ్నించే అవకాశం ఇవ్వండి

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి భైరవబోట్ల



**కొత్తగూడెం, మే 22 (నిఘా న్యూస్):** ఈనెల 27న జరగనున్న ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టపదులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి మధిర ప్రముఖ న్యాయవాది భైరవ బొట్ల శ్రీనివాసరావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం కొత్తగూడెం, భద్రాచలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కోర్టు,బ్యాంకు తదితరచోట్ల పట్టభద్రులను కలిసి ఓట్ల అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 27 జరిగే ఉప ఎన్నిక పోలింగ్ లో తన సీరియల్ నెంబర్ 44 పై ఓటేయాలని కోరారు.ప్రజల పక్షాన మండలిలో మాట్లాడేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ సమస్యలపై,ఉద్యోగులకు భారంగా మారిన జీఓ 317 రద్దుకు పోరాడతా మన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జ్యోతుల





**గోకవరం, మే 22 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గాదెలపాలెం, తంటికొండ గ్రామాలలో పలువురి కుటుంబాలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. గాదెలపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీనాయకులుపీత అర్జున్ రావు సతీమణీ సన్యాసమ్మ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున ఆమె కన్నుమూశారు. ఇటీవల కాలంలోతంటికొండగ్రామంలోబద్దిరెడ్డినాగ వెంకటేశ్వరరావు,బద్దిరెడ్డి అప్పన్న దొర వారి తమ్ముడు కుమార్తె సిరి పాప కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇందుకుగాను నెహ్రూ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు, నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు బద్దిరెడ్డి అచ్చన్న దొర,పెద్దాడ వెంకన్న దొర,గెడ్డం బాబు,నియోజవర్గ యువత అధికార ప్రతినిధి గళ్ళ రాము, గళ్ళ కృష్ణ, మాజీ ఎంపీటీసీ గుత్తుల మహాలక్ష్మి,గుండాశివ ప్రసాద్, మండిగ బాలాజీ,మండిగ గంగాధర్, వెలిశెట్టి వెంకన్న దొర, చింతల నాగు,వై నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని పనులను బుధవారం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం ఏ ఎస్ పి జగదీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేశామని తెలిపారు.

*-అల్లూరి జిల్లా, మే 22 (నిఘా న్యూస్):*

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి



**గాజువాక, మే 22 (నిఘా న్యూస్):** గాజువాక నియోజకవర్గం లోని 75 వ వార్డు క్రీడా మైదానంలో భారత్ బాక్సింగ్ క్లబ్ కోచ్ చెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులకు ఆహారం విశాఖ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఎక్కువగా మొబైల్స్ లో గేమ్స్ పట్ల ఆసక్తి తగ్గించి మైదానంలో క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని క్రీడలను జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని కోరారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి



**అంబర్ పేట, మే 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట ప్రేమ్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి సహిత పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బుధవారం లక్ష్మీ నరసింహస్వామి వారి జయంతి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన నరసింహ స్వామి వారి హోమం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆచార్య ఆత్రేయ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజాది కార్యక్రమాల్లో ఫిలిం ప్రొడ్యూసర్, డైరెక్టర్ దినేష్ మాధవి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం గుప్తా రమేష్, యాదిగిరి, బాల్ రెడ్డి, ప్రేమ్ దాస్,తిరుపతి గుప్తా రవీందర్ గుప్తా, భాస్కర్ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో.. జీలుగ జనుమ విత్తనాలు



**ధర్మపురి, మే 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ, జనుమ విత్తనాలు సబ్సిడీపై రైతులకు ధర్మారంలో అందుబాటులో ఉన్నాయని మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మంగళవారం తెలిపారు. జీలుగు 30 కిలోల బస్తా రూ.1,116, జనుము 40 కిలోల బస్తా రూ.1,448 లకు సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ లు వెంట తీసుకొని రావాలని పాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి కోరారు.

## రెండు కిలోల గంజాయి స్వాధీనం



**దమ్మపేట, మే 22 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం చిల్లగుంపు గ్రామానికి చెందిన కొయ్యల సత్తిబాబు అనే వృధుడు తన ఇంట్లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నాడనే సమాచారంతో దమ్మపేట పోలీసులు సత్తిబాబు ఇంటిపై దాడులు నిర్వహించగ సత్తిబాబు ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన రెండు కిలోల గంజాయిని పోలీసులు గుర్తించారు. నిందితులు ఒరిస్సా నుంచి గంజాయి తీసుకొచ్చి స్థానికంగా ఉన్న యువతకు విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు.ఇంట్లో అక్రమంగా ఉంచిన రెండు కేజీల గంజాయి,ఒక ద్విచక్ర వాహనంతో పాటు నిందితున్ని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి ఆ వ్యక్తికి గంజాయి సప్లయ్ చేసేది ఎవరు అన్న కోణంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జలమండలిలో అవినీతి జలగలు

- అడిక్ మెట్ సెక్షన్ లో అధికారులు, సిబ్బంది అవినీతి లీలలు
- అభివృద్ధి పనుల్లో కమిషన్లు, బినామీలతో నామినేషన్ పనులు చేయిస్తున్న మేనేజర్
- దృష్టి సారించని ఉన్నతాధికారులు

**అంబర్ పేట్, మే 22 (నిఘా న్యూస్):** జలమండలి అంబర్ పేట్ సబ్ డివిజన్ పరిధిలోని అడిక్ మెట్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు, సిబ్బందిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సెక్షన్ పరిధిలో నివసించే మంచినీటి వినియోగదారులు తమ పనులు జరగాలంటే ఇక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తుందనే విమర్శలున్నాయి. కొత్త నల్లా,డ్రైనేజీ కనెక్షన్లు, నేమ్ చేంజ్, బిల్డింగ్ లోపాలు తదితర పనులు జరగాలంటే ఈ సెక్షన్ లో పనిచేస్తున్న జలమండలి మేనేజర్ మొదలు లైన్ మెన్లు జనరల్ పర్పస్ వర్కర్ల(జిపి)ల వరకు డబ్బులు సమర్పించుకోవాల్సి వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పనుల కోసం వినియోగదారులు స్వయంగా వెళ్లి దరఖాస్తు చేసుకుంటే పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని, అదే పనిని ఇక్కడి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి డబ్బులు ఇచ్చి అప్పగిస్తే చిటికెలో చేసి పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలు సందర్భాల్లో వినియోగదారులు తాము అడిగిన డబ్బులు ఇవ్వని పక్షంలో అధికారులు వారిని నెలల తరబడి వారిని కార్యాలయం చుట్టూ తిప్పించు కుంటున్నారని వారు పేర్కొన్నారు. దీంతో గత్యంతరం లేక చాలామంది ఇక్కడి జలమండలి అధికారులు, సిబ్బందికి డబ్బులు ఇచ్చి పనులు చేయించుకోవాల్సి వస్తుందని వారు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఒకరి పేరు మీద ఉన్న నల్లా కనెక్షన్ ను మరొకరి పేరు మీదకు( నేమ్ చేంజ్) మార్చడానికి ఇక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పదివేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సెక్షన్ కార్యాలయంలో ఏళ్ల తరబడి తిష్టవేసిన కొంతమంది క్షేత్రస్థాయి అధికారులు సిబ్బంది చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ వినియోగదారుల నుంచి అందిన కాడికి దండుకుంటున్నట్లు తెలిసింది. పై స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులను బుట్టలో వేసుకున్న ఇక్కడ ఏళ్ల తరబడి తిష్ట వేసిన సదరు అధికారులు, సిబ్బంది అడించే ఆటగా, పాడిన పాటగా కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇక్కడ గత రెండేళ్లుగా సెక్షన్ మేనేజర్ గా పనిచేస్తున్న అధికారికి కొత్తగా ఏర్పాటు చేసే మంచినీరు, డ్రైనేజీ పైప్ లైన్ లకు సంబంధించి కాంట్రాక్టర్ల నుంచి భారీ మొత్తంలో కమిషన్లు అందుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించిన సదరు మేనేజర్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా సదరు అధికారి తనకు సంబంధించిన బినామీ వ్యక్తులకు కొత్త మ్యాన్ హోళ్ల నిర్మాణం, పాత వాటికి మరమ్మతులు, వాల్ లీక్ లాంటి నామినేషన్ వర్క్ లను అప్పగిస్తూ అందులో కూడా కమిషన్లు దండుకుంటున్నట్లు తెలిసింది. అడిక్ మెట్ సెక్షన్ పరిధిలోని అవినీతికి పాల్పడుతున్న సదరు అధికారులు, సిబ్బందిపై కొంతమంది అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదేవిధంగా ఐదు నెలల క్రితం ఈ సెక్షన్ పక్కనే ఉన్న అంబర్ పేట్ సెక్షన్ మేనేజర్ కొండపల్లి యాదగిరి రెడ్డి నేమ్ చేంజ్ కోసం బండి కేశవ్ అనే వ్యక్తి నుండి పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తమపై ఏసిబి అధికారుల నిఘా ఉందని తెలిసినా అడిక్ మెట్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిలో ఏ మాత్రం మార్పు రాలేదనే ఆరోపణలు ఉన్నాయి.




# ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి



**అబ్దుల్లాపూర్ మెట్, మే 22 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శాశంక కు మెమోరండం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ గ్రామంలో సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమిని 2005 లోనే పిఓటి కింద తీసుకోవడం జరిగిందని ఈ భూమిలో జేఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీ నిర్మించారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కింద పది ఎకరాల్లో జిల్లా స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చారనిఈభూమిలో ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ నిర్మించడం జరిగిందని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ప్రస్తుతం 25 ఎకరాలలో అందులో పల్లె ప్రగతి కింద చెట్లు పెట్టినటువంటి భూమిని కూడా చెట్లని తీసివేసి భూమి మొత్తం చదును చేసి ప్లాట్లు చేసి ఫ్రీ కాస్ట్ వేస్తున్నారని తెలిపారు. భూకబ్జాదారులు ఈ భూమి మీదకి పోలీసు వాళ్ళు, రెవిన్యూ వాళ్లు ఎవరు రాకూడదని కోర్టు ఆర్డర్ తీసుకుని లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారు. భూ బకాసురులకి కోర్ట్ ఆర్డర్ రావడానికి కారణం రెవిన్యూ అధికారులేనని వారి నిర్లక్ష్యం వల్లనే ఈ ఆర్డర్ వచ్చిందని వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి కోర్టు ఆర్డర్ తీసివేయించాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి నరసింహ కలెక్టర్ ను కోరారు. పేదోడికి 60 గజాల ఇండ్ల స్థలం ఇవ్వమంటే వారి మీద కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారు. అదే రియల్ ఎస్టేట్ వాళ్ళకి మాత్రం అప్పనంగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూములు అప్పచెప్తున్నారు. అర్హులైన పేదలకు 60 గజాల ఇళ్లస్థలాలు ఇవ్వాలని గుడిసెలు వేస్తే విపరీతంగా లాటి చార్జ్ చేసి కేసులు పెట్టారు. అదే డబ్బున్న వాళ్లు ప్రభుత్వ భూములు ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. కావున రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైన వాటిని రక్షించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, గుండె శివకుమార్, ఇరుగు బిక్షపతి, చిర్ర శివశంకర్ పాల్గొన్నారు.

# శిక్షణతో వైద్య సేవల్లో నైపుణ్యత

### ప్రిన్సిపల్ డాక్టర్ రజని రెడ్డి

**హైదరాబాద్, మే 22 (నిఘా న్యూస్):** డాక్టర్లులకు, వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం తో వారు అందించే వైద్య సేవల్లో నైపుణ్యత సాధించడం జరుగుతుందని ప్రధాన ఆచార్యులు (ప్రిన్సిపల్), ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ రజని రెడ్డి వెల్లడించారు. ప్రస్తుత వైద్య విధానంలో, ఆదునాతనమైన ఔషధాలతో, నూతన పద్ధతుల ద్వారా గర్భిణీ స్త్రీలకు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని సుల్తాన్ బజార్ కోటి లోని ప్రాంతీయ ఆరోగ్య, కుటుంబ పురుషులు సంక్షేమ శిక్షణ కేంద్రం నిర్వాహకులు ప్రధాన ఆచార్యులు ప్రిన్సిపల్ డాక్టర్ రజని రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలోని డాక్టర్లకు, స్టాఫ్ నర్స్ లకు, ఆరోగ్య కార్యకర్తలకు విడతలవారీగా శిక్షణ పొందిన మాస్టర్ డాక్టర్లతో వైద్య సేవలలో ఉన్నత సాధించాలని శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. డెమో మంజుల మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు నూతన మార్గదర్శకాలతో తమ తమ ఆసుపత్రులకు వెళ్లి గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ రాజశేఖర్ ఏపీడిమియాలజిస్ట్, డాక్టర్ రవితేజ ఎం ఎల్ సి డి, జి మంజుల హెచ్ ఈ టి, రామాంజనేయులు సి ఓ, పుష్ప ఎం ఐ, నరసింహారెడ్డి హెచ్ ఈ ఓ, స్వరూప రాణి హెచ్ఈఓ, జయలలిత పీహెచ్ఎన్ మొదలైన మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్లకు, స్టాఫ్ నర్స్ లకు నాణ్యమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.



# మల్లన్న గెలుపు కోసం మేడారంలో పూజలు



### మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్

**తాడ్వాయి, మే 22 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకొని స్థానిక పట్టభద్రులందరిని కలిసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించగలరని తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇన్చార్జి అచ్చు నూరి కిషన్ కోరారు.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో అవిశ్రాంతంగా కృషి చేసిన తీన్మార్ మల్లన్న'కు పట్టం కట్టి పెద్దల సభకు ఎంపిక చేయాలని పట్టభద్రులందరిని వేడుకుంటున్నాను. అంతేకాకుండా ప్రజా పాలన ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా మల్లన్న పోరాటం ఓ ఘట్టం కాగా మేధావులు,పట్టబద్రులు మంచి మనసుతో ఆలోచించి మల్లన్న ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సారలమ్మ పూజారి కాక కిరణ్, మల్లన్న టీమ్ తాడ్వాయి మండల సభ్యులు రాసల సురేష్, సురేందర్ సింగ్, జాలిగపు జంపన్న, కాక రంజిత్, పోలబోయిన సురేష్, మహేష్, గజ్జెల రాజశేఖర్, చెర్ప రవీందర్, చెర్ప నేతాజీ, కదారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




ఏ ఎస్ రావు నగర్ లో బుధవారం గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో మల్లాపూర్ కార్పొరేటర్-పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, శివ తదితరులు పాల్గొన్నారు.

*-ఏ ఎస్ రావు నగర్, మే 22 (నిఘా న్యూస్):*

## ఆర్ఆర్ కాలనీలో తాగునీటికి కటకట



**గోకవరం, మే 22 (నిఘా న్యూస్):** గోకవరం మండలంలోని కృష్ణుని పాలెం గ్రామంలో గల ఆర్ఆర్ కాలనీలో త్రాగునీరు సరఫరా జరగక పోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో నిర్వాసితులైన దేవీపట్నం మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు గోకవరం మండలంలోని కృష్ణపాలెం గ్రామంలో గల ఆర్ఆర్ కాలనీలో నివసిస్తున్నారు. అయితే ఆర్ఆర్ కాలనీకి ఇల్లు రోడ్లు డ్రైన్లు వాటర్ ట్యాంకులు నిర్మించినప్పటికీ వాటర్ ట్యాంకుల్లో మంచినీరు సక్రమముగా సరఫరా కావడం లేదని ఆర్ఆర్ కాలనీ వాసులో ఆరోపిస్తున్నారు. ఈ విషయమై నిఘా విచారణ జరపగా కృష్ణపురం ఆర్ఆర్ కాలనీలో ఉంటున్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు వారికి అవసరమైన పనుల కోసం దేయపట్నం మండల అధికారులను ఆశ్రయిస్తున్నారు. వివిధ పథకాల కింద అభివృద్ధి నిమిత్తం సుమారు దేపట్న మండలాధికారులకు చెల్లిస్తున్నారని కృష్ణపాలెం పంచాయతీకి ఎటువంటి సొమ్ములు చెల్లించడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయమై ఆర్ఆర్ కాలనీవాసులు సంప్రదించాలని కృష్ణపురం వాసులు వారికి విజ్ఞప్తి చేశారు.

## తల్లిదండ్రులు తలెత్తుకునేలా ఎదగాలి

### రాష్ట్ర స్థాయి ర్యాంకర్ పాగి శశాంక్,అనూషకు ఘన సన్మానం



**మధిర, మే 22 (నిఘా న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ ఆయుష్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు కోరారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 466 మార్కులతో మూడవ ర్యాంకు సాధించిన పాగి శశాంకును, పదవ తరగతిలో 9.7 జిపిఎ సాధించిన పాగి అనూషను బుధవారం మధిరలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు, ర్యాంకులే కాకుండా చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, మానవ సంబంధాలను పెంపొందించు కోవాలని వారు సూచించారు. మధిరకి చెందిన శశాంక్ అనూషాలు భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆశీర్వదించారు. విద్యార్థులు శశాంక్,అనూష లను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి తల్లి దండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ బీమా చెక్కు




**పాలకుర్తి, మే 22 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గిరగాని యాకయ్య ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా ప్రత్యేక చొరవతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అందించి మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటామని తెలిపారు.

## ఆర్ఎంపీలు అత్యుత్సాహం వద్దు



**బైంసా, మే 22 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనకు లోబడే ప్రథమ చికిత్స వైద్య సేవలు అందించాలని డివిజన్ అధ్యక్షులు మోహన్ అన్నారు బుధవారం కుబీర్ మండల కేంద్రంలో ఆర్ఎంపీల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఆర్ఎంపి లు అత్యుత్సాహం ప్రదర్శించకుండా నిర్వహించి నిర్వహించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సాగర్ మండల అధ్యక్షుడు గంగాధర్ కార్యదర్శి మహేష్ పోశెట్టి పెంటాజి శంకర్ మండల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ జయంతి



**కోరుకొండ, మే 22 (నిఘా న్యూస్):** స్వయంభు శ్రీ వైష్ణవ శైవ క్షేత్రం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం నరసింహ స్వామి జయంతి సందర్భంగా విశేషమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పరాసర రంగరాజు బట్టర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమం జరిగింది. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

## వైభవంగా చౌడాలమ్మ దేవి కళ్యాణం

### యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ



**గంభీరావుపేట, మే 22 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ శ్రీ చౌడాలమ్మ దేవి కళ్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడాలమ్మ దేవి ఉత్సవాలు కన్నుల పండువగ సాగాయి. ఉదయం మైల బోనం మధ్యాహ్నం పోచమ్మ బోనాలు సాయంత్రం చౌడలమ్మ బోనాలు బుధవారం రోజున పుట్టకు దని పోయుట పుట్ట బంగారం తెచ్చుట చౌడాలమ్మ కళ్యాణం పట్నాలు సాయంత్రం గావు పట్టుట కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. స్థానిక యాదవ సంఘం నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## బుద్ధ పూర్ణిమకు... ముస్తాబైన బుద్ధవనం



**నాగార్జునసాగర్, మే 22 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో గురువారం బుద్ధ పౌర్ణిమ, బుద్ధ జయంతి సందర్భంగా విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా ముస్తాబైన బుద్ధవనం. గురువారం బుద్ధ జయంతి సందర్భంగా నాగార్జున సాగర్ బుద్దవనంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, బుధవారం ముఖద్వారం ఇరువైపులా విద్యుత్ కాంతులను ఏర్పాటు చేశారు. బుద్దవనం పైనుండి లేజర్ లైట్ షో బుద్ధ పౌర్ణిమ పురస్కరించుకుని గురువారం ఉదయం నుండి సాయంకాలం వరకు ఉచిత ప్రవేశం కలదని బుద్దవనం అధికారులు తెలిపారు.

# అవినీతి అక్రమాల్లో కూరుకు పోయిన నార్సింగి




## ఓపెన్ ప్లాట్లకు ఇంటి నంబర్లు మంజూరు

**రాజేంద్రనగర్, మే 22 (నిఘా న్యూస్):** అవినీతికి కేరాఫ్ గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ మారిందని మున్సిపల్ ప్రజలు చర్చించుకుంటున్నారు. తాజాగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం పెట్టిన నెగ్గించుకున 14 కౌన్సిలర్లు.దీంతో మున్సిపల్ కౌన్సిలర్లు ఒకరిపై మరొకరు వారు చేసిన అక్రమాలను వారే తొడుకున్నారు.నువ్వు ఇంత కబ్జా చేశావు అని ఒకరంటే,నువ్వేమి తక్కువ కబ్జా చేశావా అని మరొక కౌన్సిలర్లు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకున్నారు. మున్సిపల్ పరిధిలో 59 జీవో కింద సర్వే నంబర్ 147 లో బినామీ పేర్లతో నాలుగు నఖిలీ పట్టాలను సృష్టించి కబ్జా చేసినట్టు మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ శివారెడ్డి పై విమర్శలు చేశారు. కోకాపేట్ గ్రామంలో కమర్షియల్ భవనం నిర్మాణం కోసం 40 గజాల స్థలాన్ని ఆక్రమించాడని ఆరోపణలు చేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 1600 గజాల స్థలాన్ని మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ కబ్జా చేశారని అలాగే విల్లా గ్రీన్ లో 16 ఓపెన్ ప్లాట్లను ఇంటి నంబర్లను ఇప్పించి ఒక విల్లాను లోపాయికారి ఒప్పందం కుదిరించుకుని ఖాజేశాడని కోకాపేట్ కౌన్సిలర్ శివారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇదంతా ఒక ఎత్తయితే పార్టీ మారడంతో ఇలా ఇరువురు చేసిన అక్రమాలను మీడియా ముఖంగా బట్టబయలు చేసుకున్నారు.వీరు చేసిన అక్రమాలను జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటారా లేక గమ్మునుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.ఓపెన్ స్థలాలకు ఇంటి నంబర్లను ఇవ్వడం ఎంతవరకు సాధ్యమవుతుంది. ఇందులో మున్సిపల్ అధికారులు సైతం పెద్ద మొత్తంలో డీల్ కుదిరించు కున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ కంఠం అన్యాక్రాంతంలో ఎవరి వాటా ఎంత 250 గజాల గ్రామ కంఠం స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి శివారెడ్డి విక్రయించడం జరిగిందని మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ అన్నారు.గ్రామ కంఠం స్థలం అన్యాక్రాంతం అవడానికి రెవిన్యూ అధికారులు పూర్తి సహకారాలు అందించినట్టు తెలుస్తుంది.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన అధికారులే ఇలా అక్రమార్కుల పక్కన చేరి కోట్లు విలువ చేసే భూములను మింగేస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.ఇంత అవినీతి జరిగిన ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే లోతుగా అధ్యయనం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన పాలకవర్గం ఆయా శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# డిబిఎఫ్ మహాసభలకు కరపత్రాలు విడుదల



### ప్రశ్నించే ప్రజా గొంతుక దళిత బహుజన ఫ్రంట్

**వర్ధన్నపేటం, మే 22 (నిఘా న్యూస్):** సమాజంలో వివక్షతకు గురవుతున్న దళిత,పీడిత, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ వారి తరఫున ప్రశ్నించే ప్రజా గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) నిలుస్తుందని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, జిల్లా మాదాసి సురేష్ పేర్కొన్నారు.బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తూరు గ్రామంలో ఈ నెల 30న జరిగే డిబిఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1985లో కారంచేడు,1991లో చుండూరులో దళితుల మీద జరిగిన అమానవీయమైన ఊచకోతల అనంతరం 1995 వ సంవత్సరంలో దళిత బహుజనల పక్షాన పోరాడడానికి సమాజంలో ఒక బలమైన సంఘంగా డిబిఎఫ్ కొరివి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పురుడు పోసుకుందన్నారు. నాటినుండి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ, మహిళ వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద డిబిఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిబీఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్నదని,ఈ మహాసభలకు జిల్లా నుండి అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిబీఫ్ కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు మంద వీరస్వామి, మంద భాస్కర్, వీరంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్భగూడెం సచివాలయం ఆకస్మిక తనిఖీ

### సచివాలయం సిబ్బంది ఏకరూప దుస్తులు ధరించాలని సూచన



**జీలుగుమిల్లి, మే 22 (నిఘా న్యూస్):** ధర్భగూడెం గ్రామ సచివాలయాన్ని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సచివాలయం పరిధిలో ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మురుగు నీటి డ్రైన్స్ శుభ్రపర్చాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' నిర్వహించి మలతీయాన్, అబేట్ తదితర క్రిమి సంహారిక మందులను పిచికారీ చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది హాజరు తనిఖీ చేసి సచివాలయం సిబ్బంది ఏకరూపు దుస్తులు విధిగా ధరించాలన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో వెళ్లి ఓవర్ హెడ్ త్రాగునీరు ట్యాంక్ పైకెక్కి పరిశీలించి ప్రతి పదిహేను రోజుల కొకసారి విధిగా క్లోరినేషన్ చెయ్యాలని సిబ్బందికి సూచించారు. దోమల నివారణకు అన్ని గ్రామాలలో ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతే ప్రజలు వ్యాధుల బారిన పడరని అలాగే ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి నిఖిల్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆడమ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండను పరామర్శించిన కూనంనేని

### సంవత్సర కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న భువనగిరి సిపిఐ కార్యదర్శి



**భువనగిరి, మే 22 (నిఘా న్యూస్):** సంవత్సర కాలంగా భువనగిరి మండల సిపిఐ కార్యదర్శి ముదిగొండ రాములు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు వారి ఆరోగ్యం క్షీణిస్తున్న విషయం తెలుసుకున్న వెంటనే వారిని పరామర్శించడానికి స్వయంగా బస్వాపురం గ్రామానికి వచ్చారు. ముదిగొండ రాములు గురించి కుటుంబ సభ్యులతో వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు . చివరి దశలో ఉన్న రాములను చూసి దిగ్భ్రాంతి చెందారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరినారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరిలక్ష్మయ్య మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు చిక్క బిక్షపతి మరిపెల్లి రాములు సోమన ఐలయ్య భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం చింతల పెంటయ్య తోపాటు కుటుంబ సభ్యులు భార్య ముదిగొండ లక్ష్మి కుమారులు శివకుమార్ ఠాగూర్ కూతురు వెన్నెల తదితరులు ఉన్నారు.

## యాదమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల, మార్చి 22 (నిఘా న్యూస్):** కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు యాదమ్మ (60) బుధవారం మృతి చెందారు.వారి భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. వారి వెంట మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి,ఓడపెల్లి కొమురయ్య,ఓడపెల్లి రవీందర్,బోనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య,పులిపంపుల భాస్కర్,దుద్దుల పరశురాములు,రెడ్డి రాజుల రమేష్, ఓడపెల్లి పూర్ణ,యాకన్న,వెంకన్న,అశోక్,సాత్విక్,తదితరులున్నారు.

## ఈ సెట్ లో ర్యాంక్ సాధించిన రవి



**ధర్మపురి, మే 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బొప్పనపెల్లి అభిలాష్ ఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటాడు. బోర్డు వెల్లడించిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ 63వ ర్యాంక్, బ్రాంచ్ 37వ ర్యాంక్ సాధించాడు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో గల ప్రభుత్వ కళాశాలలో బొప్పనపెల్లి అభిలాష్ పాలిటెక్నిక్ పూర్తి చేశాడు. విద్యార్థి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధించడం పట్ల అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభిలాష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మ పాఠశాలల నిర్మాణ పనుల తనిఖీ

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**పాలకుర్తి, మే 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి ధ్యేయంగా నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుదవారం తనిఖీ చేశారు. మండలంలో ఎంపిక చేసిన 29 ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి మండలంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లను స్వయంగా పర్యవేక్షణ చేసి పలు సూచనలు చేశారు. జూన్ ఒకటో తేదీ లోపు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి పాఠశాలలు ప్రారంభించే లోపు సుందరంగా తీర్చిదిద్దాలనికోరారు.పాఠశాలలఅభివృద్ధిపనులను ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలని కోరారు. ఈ పాఠశాలల తనిఖీలలో భాగంగా డి ఆర్ డి ఓ మొగిలప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఏ ఈ లు సామంత్, శశిధర్ రెడ్డి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నవీన ప్రధాన ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారి పనులు అడ్డుకున్న గ్రామస్తులు

### నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్



**కరీంనగర్ రూరల్ మే 22 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామం నుండి జరుగుతున్న వరంగల్, జగిత్యాల జాతీయ రహదారి పనులను ఇరుకుల్ల గ్రామ రైతులు, గ్రామస్తులు బుధవారం అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ పంట భూములను సేకరించిన అధికారులు తమకు ఇంతవరకు పరిహారం చెల్లించలేదని గ్రామస్తులు తెలిపారు. పరిహారం చెల్లించాలని అడిగిన ప్రతిసారీ అధికారులు దాటవేస్తున్నారని వాపోయారు. కాగా స్థానిక అధికార యంత్రాంగం రెండు మూడు రోజుల్లో బాధితుల అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని చెప్పడంతో రైతులు, గ్రామస్తులు తమ ఆందోళన విరమించారు. సకాలంలో పరిహారం అందించనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాశిపాక రమేష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, తరిగొప్పుల సతీష్, న్యాలం సంజీవ్, ఎగుర్ల కనకయ్య, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి మేళ తాళాలు బహుకరణ



**ధర్మపురి, మే 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి ధర్మారం గ్రామస్తుడు తన్నీరు రాజేందర్ - పద్మ దంపతులు బుధవారం మేళ తాళాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి కాంతారెడ్డి, గ్రామస్తులు తన్నీరు రాజేందర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. నరసింహుడి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## మత్స్యగిరి క్షేత్రంలో నృసింహ జయంతి



**వలిగొండ, మే 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం అతి పురాతనమైన ఎంతో మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి క్షేత్రం. ఈ క్షేతంలో శ్రీ నృసింహ జయంతి సందర్భంగా బుధవారం దేవస్థానంలో స్వయంభూ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి స్వామివారికి 108 కళాశాలతో పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమం వైభవంగా శ్రీ భూ సమేత లక్ష్మీ నరసింహస్వామి వారికి కళ్యాణోత్సవం జరిగింది. ఆ తరువాత భక్తజన సందోహముతో శ్రీ మత్స్యగిరి స్వయంభూ స్వామి వారికి లక్ష పుష్పార్చన,అశేష భక్తవాహినితో భజనలతో స్వామివారి నామ సంకీర్తనలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పల్లకీ సేవ జరిగింది. శివానందలహరి భక్తబృందం (తొర్రూరు) వారిచే సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం శ్రీ నృసింహ స్వామి స్తోత్ర పారాయణాదులు చేయడం జరిగింది. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సులను సిస్టర్ అనడం కన్నా... అమ్మ అని పిలవడమే ఉత్తమం

### ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**కూకట్ పల్లి, మే 22 (నిఘా న్యూస్):** నర్సుల వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, రోగికి బాధా నివృత్తి అయాక ముందు స్మరించుకునేది, నర్సులనే అని నర్సులను సిస్టర్ అని పిలవడం కంటే అమ్మ అని పిలవడమే సముచితంగా వుంటుందని బాలలు, స్త్రీల హక్కులు, సాధికారత కోసం విశేష కృషి చేస్తూ అంతర్జాతీయ గుర్తింపు పొందిన డా.మమతా రఘువీర్ అన్నారు. శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పటల్‌లో జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం, మాతృదినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిచారు. ఆధునిక కాలంలో స్త్రీలు ఇంటా బయట పనితో పాటు పిల్లల సంరక్షణను చేసుకోడానికి ఒత్తిడికి లోనవుతున్నారని, వారు తమ ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలని డా.మమత కోరారు. సభకు డా.ఆలూరి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. హాస్పటల్ ఛైర్మన్ డా.వి.ఎస్.రామ చంద్ర, మేనేజింగ్ డైరక్టర్ డా.తుషార, నర్సులకు సమావేశంలో పాల్గొన్న తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. హాస్పటల్‌లోప్రసవించిన తల్లులను వీరపనేని కామాక్షమ్మ సత్కరించి శుభాశీస్సులందించారు. హాస్పటల్ లో అత్యుత్తమ సేవలందిచిన నర్సులను సన్మానించారు.

## హన్మకొండలో రేపు రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

**వరంగల్, మే 22 (నిఘా న్యూస్):** ఈ నెల 24 న ప్రెస్ క్లబ్ హనుమకొండ లో ఇంటలెక్చువల్స్ ఫోరం - ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు జరుగుతుందని, ఇట్టి సదస్సుకు ముఖ్య అథితిగా హనుమకొండ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, "రాజ్యాంగ పరిరక్షణలో ప్రజా ప్రతినిధుల పాత్ర" అనే అంశంపై సామాజిక విశ్లేషకులు బొజ్జా భిక్షమయ్య ప్రధాన వక్తగా విచ్చేస్తారని, గౌరవ అథితులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కే.వెంకట్ నారాయణ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా, తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.మహమ్మద్ రియాజ్, సామాజిక ఉద్యమకారిణి ప్రీతి దయాళ్ హాజరవుతున్నట్లు ఫోరమ్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.ఎర్రగట్టు స్వామి, కో-కన్వీనర్ ప్రొఫెసర్ జి.వీరన్న నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు, మేధావులు ప్రజాసంఘాల నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఫోరమ్ కోరింది.

## ఐదవ దశలో 62.19 శాతం ఓటింగ్



**న్యూఢిల్లీ, మే 22 (నిఘా న్యూస్):** ఐదవ దశ లోక్‌సభ ఎన్నికలలో 62.19 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ఇది 1.97 శాతం తక్కువని తెలిపింది. సోమవారం(మే 20) సాయంత్రానికి ఐదవ దశ ఎన్నికలు ముగియడంతో ఇప్పటి వరకు 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 428 లోక్‌సభ నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తయింది. మే 25, జూన్ 1న జరగనున్న మిగిలిన రెండు దశలతో ఏడు దశల లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తి అవుతుంది.2019 ఎన్నికల ఐదవ దశలో 51 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా 64.16 శాతం ఓటింగ్ నమోదైంది. నాలుగవ దశలో 69.19 శాతం పోలింగ్ నమోదు కాగా మూడవ దశలో 65.68 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తాజా గణాంకాలు చెబుతున్నాయి. రెండవ దశలో 69.64 శాతం పోలింగ్ నమోదు కాగా మొదటి దశలో 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు, వాటిని మొత్తం ఓటింగ్ శాతానికి కలపాల్సి ఉంటుందని,ఈ కారణంగా ఫలితాలు వెలువడిన తర్వాతే తుది ఓటింగ్ శాతం తెలుస్తుందని ఎన్నికల కమిషన్ తెలిపింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్, మే 22 (నిఘా న్యూస్):** చిన్ననాటి స్నేహితులు 30 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకా లు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలై బలై చేశారు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. బుధవారం శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల, ఉర్సు కరీమాబాద్లో 1993 -1994లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చదువులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం చాలా బాగా ఏర్పాటు చేశారని ప్రతి సంవత్సరం ఇదే విధంగా కొనసాగిస్తూ మీరంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒక్కొక్కరుగా వారిని పరిచయం చేసుకుంటూ వారి కుటుంబం గురించి స్నేహితులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులంతా ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించిన తాళ్ల రాజేందర్, వనం శ్రీకాంత్, గుడిమల్ల రామారావు, కంచ తిరుపతి, కోరే నాగరాజు, బైరి నాగరాజు, ఎస్. నరేందర్, మచ్చ హరి, బొల్లెన మధు, గాడి పెల్లి సరిత, కోరే వెంకటలక్ష్మి, శోభారాణి, బైరు రామ చందర్ తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**హబ్సిగూడ, మే 22 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 23 వ తేదీ గురువారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి గ్రీన్ హిల్స్ ఫీడర్ స్ట్రీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో గ్రీన్ హిల్స్ కాలనీ, బృందావన్ కాలనీ, వసంత విహార కాలనీ, వివి నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. అలాగే 11 కె.వి. ఐ ఎస్ ఐ ఫీడర్ స్ట్రీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12.45 నిమిషాల నుండి 2.15 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో జే ఎస్ ఎన్ కాలనీ వివి నగర్ గాంధీ గిరిజన బస్తి రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 నుండి 27 వరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. 11 కెవి సైంటిస్ట్ కాలనీ ఫీడర్ ఎన్జీఆర్ఐ సబ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆ సమయంలో సైంటిస్ట్ కాలనీ, జహీర్ నగర్, సాయి ఎంక్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. 11 కెవి ఎంజిఆర్ఐ ఫీడర్ పరిధిలోని ఎన్జీఆర్ఐ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో ఎన్జీఆర్ఐ ఆఫీస్ ఐఐసిటి క్వార్టర్స్ సిసిఎంబి క్వార్టర్స్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఏ ఈ ఎన్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన సీతక్క



**ఏటూరు నాగారం, మే 22 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం చల్పాక గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం కుమారుడు సంతోష్-వసంత ల వివాహమహోత్సవ వేడుకలకు బుధవారం మంత్రి సీతక్క హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని అవి త్వరలోనే అందుతాయని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ నాయకులు,గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై నగర సంకీర్తన





**రంగశాయిపేట, మే 22 (నిఘా న్యూస్):** రంగశాయిపేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ ఆంజనేయ స్వామి మాల ధారణ ధరించిన హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహంను హంస వాహనంపై (పల్లకి సేవ) నగర సంకీర్తను డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో నృత్యం చేస్తూ రంగశాయిపేట గ్రామ పురవీధుల గుండా పురాతన దేవాలయాలను అన్నింటిని చుట్టి తిరిగి యథాస్థానానికి తీసుకొని వచ్చారు. సికింద్రాబాద్ వాస్తవ్యులైన పిట్టంపల్లి రామలింగాచారి శ్రీ అయోధ్య బాల రాముల వారి కోసం స్వంత హస్తాలతో తయారు చేసిన పంచలోహ పాదుకలను పల్లకిలో ఉంచి గ్రామ ప్రజల దర్శణార్థం నగర సంకీర్తన చేయడం చాలా ప్రత్యేకతను చాటుకుంది. భారీ సంఖ్యలో పెద్దలు, మహిళలు, పిల్లలు నగర సంకీర్తనలో ఉత్సాహంగా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారిని శ్రీ బాల రాముల స్వామి వారి పాదుకలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం సాయంత్రం ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి బొలుగొడ్డు సారయ్య, లక్కాకుల రాహుల్, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ స్వాములు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పైప్ లైన్ కు మరమ్మతులు



**నిర్మల్, మే 22 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో ఎత్తిపోతల మెయిన్ పైప్ లైన్ కు లీకేజ్ ఏర్పడింది. పైప్ లైన్ లీకేజ్ సమస్య కారణంగా రైతులు పంటలు కోసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమై సంబధిత అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు బుధవారం పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టారు.

## షారుఖ్ ఖాన్ కు వడదెబ్బ



**అహ్మదాబాద్, మే 22 (నిఘా న్యూస్):** బాలీవుడ్ సూపర్స్టార్ షారుఖ్ ఖాన్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. డీహైడ్రేషన్, వడదెబ్బతో అహ్మదాబాద్ లోని కేడీ ఆస్పత్రిలో అడ్మిట్ అయినట్లు సమాచారం. అహ్మదాబాద్ స్టేడియంలో నిన్న కేకేఆర్, హైదరాబాద్ మ్యాచ్ ఉండటంతో ఆయన అక్కడికి వెళ్లారు. కొన్ని రోజులుగా ఆ నగరంలో వడగాల్పులు వీస్తున్నాయి. దీని ప్రభావంతోనే షారుఖ్ అస్వస్థతకు లోనైనట్లు తెలుస్తోంది.

## రెండు రోజులు వర్షాలు

### ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



**హైదరాబాద్, మే 22 (నిఘా న్యూస్):** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్ జిల్లాలలో ఉరుముల మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు రేపటి నుంచి రెండు రోజులపాటు కురిసే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రూరల్ ప్రాంతాల్లో ఉండేవారు అప్రమత్తంగా ఉండటం మంచిదని సూచించారు.

## బ్లాక్ మెయిలర్, విద్యావంతుడికి మధ్య పోటీ

- అతడిని వదిలించుకోవాలని కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- విద్యావంతులు ఎమ్మెల్సీ అభ్యర్థి
- ఏనుగుల రాకేష్ రెడ్డి వైపే ఉన్నారు
- మాజీ మంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు




**పాలకుర్తి, మే 22 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అనంతరం మాట్లాడుతూ" కాంగ్రెస్ మోసపూరిత మాటలు విని ఇప్పటికే ప్రజలు మోసపోయారు, కానీ రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ కూడా ఆలోచించి ఒక మంచి చదువుకున్న విద్యావంతుడికిఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్ కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటి సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేసాడు, కానీ నేడు అదే సోషల్ మీడియా వేదిక గా తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్ మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నాం, కాబట్టి ఇలాంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక గ్రాడ్యుయేట్ మీద ఉంది, కాబట్టి అద్భుతమైన వాగ్దాటి పోరాటపటిమ,ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీద ఉంది. ఈ సమావేశంలో, పాలకుర్తి నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మణుగూరులో విషాదం

### కారులో ఊపిరాడక చిన్నారి మృతి



**మణుగూరు, మే 22 (నిఘా న్యూస్):** మండలం పరిధి సాంబాయి గూడెంలో విషాదం చోటుచేసుకుంది. కార్ డోర్స్ ఆటోమేటిక్‌గా లాక్ కావడంతో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతిచెందింది. మడకం సాయి,లిఖిత దంపతుల కుమార్తె కల్నిష ఇంటి ఆవరణలో ఆడుకుంటూ కారులోకిఎక్కింది. కాసేపటికికారు డోర్స్ ఆటోమెటిక్‌గా లాక్ కావడంతో అందులోనే చిన్నారి కల్నిష ఉండిపోయింది. చిన్నారి కనిపించడం లేదని వెతుకుతున్న తల్లిదండ్రులు కారులో పడి ఉన్నచిన్నారినిచూసి అద్దాలుపగలగొట్టారు. చిన్నారిని బయటకు తీసుకురాగా అప్పటికే చనిపోయింది. చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నెలాఖరులోగా...
# ధరణి సమస్యల పరిష్కారం



జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం, మే 22 (నిఘా న్యూస్):** ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి తహాశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్‌ల గురించి తహాశీల్దార్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణిలో 380 దరఖాస్తులు, 15రిజిస్ట్రేషన్ స్లాట్ లు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్యంగా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కూసుమంచి లోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి, ధాన్య కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఫలక్ నుమా స్టేషన్ లో...
# పట్టాలపైనే రాకపోకలు

- ప్రమాదకర పరిస్థితిలో
- పట్టాల మధ్య నిలబడి రీల్స్ చేస్తున్న యువత
- పట్టించుకుని ఆర్పీఎఫ్ పోలీసులు



**హైదరాబాద్, మే22 (నిఘా న్యూస్):** పాతబస్తీ ఫలక్ నుమా రైల్వే స్టేషన్ సమీపంలోని కాళీమాత (రేణుక ఎల్లమ్మ) దేవాలయాన్ని సందర్శిస్తున్న భక్తులు ప్రమాదకర పరిస్థితుల్లో రైలు పట్టాలపై రాకపోకలు సాగిస్తున్నారు. ప్రసిద్ధిగాంచిన ఈ పురాతన దేవాలయాన్ని ప్రతి ఆది, మంగళ, శుక్రవారాల్లో అమావాస్య సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది. ఈ దేవాలయానికి వెళ్లడానికి రైలు మార్గం ఎంతో వీలుగా ఉండడంతో భక్తులు ఎంఎంటీఎస్ రైళ్లలో ఇక్కడికి చేరుకుంటున్నారు. అయితే రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో కాళీమాత దేవాలయం ఉండడంతో భక్తులు నడుచుకుంటూ అక్కడికి చేరుకుంటున్నారు. అయితే భక్తులు రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం గుండా బయటకు వెళ్లి రోడ్డు మార్గం గుండా దేవాలయానికి చేరుకోకుండా షార్ట్ కట్‌లో ప్రమాదకర పరిస్థితుల్లో పట్టాల మీదుగా నడుచుకుంటూ అక్కడికి వెళ్తున్నారు. పట్టాల పక్కన రైల్వే శాఖ వారు రక్షణగా ఎలాంటి ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం భక్తులు గుంపులు గుంపులుగా పట్టాల ను దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఆ సమయంలో రైలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా దేవాలయానికి వచ్చే యువతి యువకులు దేవాలయం సమీపంలోని పట్టాల మధ్యలో నిలబడి ప్రమాదకర పస్థితుల్లో ఫోటోలు దిగడం, రీల్స్ చేయడం చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. పట్టాలు దాటితే పట్టుకొని జరిమానాలు విధించే ఆర్పీఎఫ్ పోలీసులు పట్టాల మధ్యలో నిలబడి రీల్స్ చేస్తున్న పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తపరిచారు. పట్టాలకు దూరంగా దేవాలయం వద్ద పులిహోర, లడ్డూలు అమ్ముకునే వారికి రోజు 200 రూపాయల జరిమానా విధిస్తున్న రైల్వే పోలీసులు, ప్రమాదకర పరిస్థితుల్లో పట్టాలు దాటుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపించారు.

## గండిపేటలో...
# గంధంగూడ కొత్త చెరువు స్వాహా



- విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- రికార్డులకే పరిమితమైన చెరువు కబ్జాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**రాజేంద్రనగర్, మే 22(నిఘా న్యూస్):** గండిపేట మండలంలో ప్రభుత్వ భూములకు చెరువులకు రక్షణ లేకుండా పోతుంది. భూముల ధరలకు రెక్కలు రావడంతో చెరువులు కుంటలు నాళాలు బోందల గడ్డలను సైతం వదలి భూ కబ్జా దారులు. గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ పరిధి గంధంగూడ లోని సర్వే నంబర్ 66 లో కొత్త చెరువు నాలుగు ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో ఉండేదని ఇప్పుడు అది కాస్త పూర్తిగా కబ్జాకు గురైందని,అలాగే గ్రామ కంఠం స్థలాన్ని గిరిదారి అనే బడా రియల్ సంస్థ సుమారు 760 గజాల స్థలాన్ని అక్రమించేందుకు ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు ఆకాష్ భోగాల శ్రీకాంత్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో గండిపేట మండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ రెవిన్యూ అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యకు చేపట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అన్నారు. అంతే కానీ ఇలా అలసత్వం వహించడం దేనికి సంకేతం అని వారు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పాన్ షాప్ నిర్వాహకులకు పోలీసుల కౌన్సిలింగ్


### నిషేధిత ఉత్పత్తులు డ్రగ్స్ అమ్మితే కఠిన చర్యలు



**కాచిగూడ, మే 22 (నిఘా న్యూస్):** కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాన్ షాప్ యజమానులతో బుధవారం పోలీసులు సమావేశమయ్యారు. మంగళవారం పాన్ షాపుల్లో మత్తు సిగరెట్లు, చాక్లెట్ల అమ్మకం శీర్షికతో నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కాచిగూడ పోలీసులు పాన్ షాప్‌లా యజమానులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఈ సందర్భంగా కాచిగూడ ఏసీపి రఘు కౌన్సెలింగ్ నిర్వహించారు. పాన్ షాపుల్లో ఎటువంటి పొగాకు ఉత్పత్తులు,నార్కోటిక్స్ డ్రగ్స్, ఈ సిగరెట్స్‌లను అమ్మ రాదని ఎసిపి హెచ్చరించారు. సూచించిన సమయానికి పాన్ షాపులను బంద్ చేసుకోవాలని ఏసిపి సూచించారు.

నిఘా ఎఫెక్ట్..

## పెద్ద చెరువులో... అక్రమ నిర్మాణం
# స్వచ్ఛందంగా తొలగింపు





**మేడిపల్లి, మే 22 (నిఘా న్యూస్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువులో అక్రమంగా నిర్మించిన షెడ్డును కబ్జాదారులు స్వచ్ఛందంగా తొలగించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ ఇకనుండి ఎవరైనా చెరువు పరివాహక ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టిన, ప్లాట్లు కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఎవరైనా అచట ప్లాటు కొనుగోలు చేసేటప్పుడు ఫ్లాట్లు చెరువు పరివాహక ప్రాంతంలో వస్తుందో లేదో తెలుసుకొని కొనుగోలు చేసుకోవాలని, లేనిచో అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. ఎఫ్ టి ఎల్ సరిహద్దులు ప్రతిదీ మున్సిపల్ కార్పొరేషన్ లో పొందుపరిచామని, ప్రతి కొనుగోలుదారు తప్పక మున్సిపల్ ఆఫీస్ కు వెళ్లి సరిహద్దులు చూసుకొని తీసుకోవాలని సూచించారు.

## అచ్చుతాపురంలో ...
# గ్రామ దేవత బాపనమ్మ జాతర



**గోకవరం, మే 22 (నిఘా న్యూస్):** గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో బుధవారం గ్రామదేవత బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా వైశాగశుద్ధ పౌర్ణమి పర్వదినం రోజున అమ్మవారి జాతర మహోత్సవాలు జరుగుతాయి. ఈసందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికత సంతరించుకుంది. సిరిమాను తిప్పడం, ఉయ్యాల సేవ ఇక్కడ అమ్మవారి జాతరలో ప్రత్యేకత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించారు.




## కొత్తపల్లిలో
# సైబీరియన్ పక్షుల సందడి

**గంభీరావుపేట, మే 22 (నిఘా న్యూస్):** ముచ్చట గొలుపే వన్నెలు మిరమిట్లు పంచే అందాలతో హొయలు పోయే సైబీరియన్ పక్షులు గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం సమీప చెరువులో కొద్ది రోజులుగా సందడి చేస్తున్నాయి. తెలుగు నలుపు వర్ణాలతో అందంగా ఉండే సైబీరియన్ పక్షులు ఏటా తమ గ్రామానికి వచ్చే విదేశీ అతిథులని గ్రామస్తులు చెబుతున్నారు. గుడ్లు పెట్టే సమయానికి ఈ గ్రామానికి వందల సంఖ్యలో వచ్చే బహుదూరపు బాటసారు లైన సైబీరియన్ పక్షులు ఇక్కడి చెట్లపై నివాసాలు ఏర్పారుచుకున్నాయి. గుడ్లు పెట్టి పొదగడంతో పాటు పిల్లలు పెద్దగయి స్వతహాగా ఎగిరిపోయే దశరాగానే స్వస్థలాలకు వెళ్లిపోవడం ఆనవాయితీగా వస్తోంది.


# చిన్నారి ఖరీదు 4.5 లక్షలు

• పీర్జాదిగూడలో ఆడబిడ్డ అమ్మకం • ఆర్ఎంపితో సహా ముఠా అరెస్ట్



డాక్టర్ శోభారాణి





సహకరించిన నిందితులు

**మేడిపల్లి, మే 22 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ రామకృష్ణ నగర్ కాలనీలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (ప్రథమ చికిత్సాలయం) లో చిన్న పాప విక్రయం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినది. కొందరు మహిళలు వీరు ఆడబిడ్డలే అన్న విషయాన్ని మరిచారో ఏమో తెలియదు కానీ అంగట్లో ఆడబిడ్డ అమ్మకానికి బేరం పెట్టారు. ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా వీరి గుట్టు రట్టయింది. అక్షర జ్యోతి ఫౌండేషన్ కు చెందిన మహిళలు తమకు ఆడపిల్ల కావాలని స్ట్రింగ్ ఆపరేషన్ చేయగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రామకృష్ణ నగర్ లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న శోభారాణి, భర్త నర్సింహ, వయస్సు (48) ని సంప్రదించగా ఆమె రూ. 4.50 లక్షలు ఖర్చు అవుతుందని ఫోన్ లో చెప్పడం జరిగింది. ముందుగా పదివేలు అడ్వాన్స్ గా చెల్లించి బుధవారం రోజు రమ్మని చెప్పారు. వారు అడ్వాన్స్ చెల్లించి క్లినిక్ కు రాగా వేరే మహిళ అక్కడకు ఒక పాపతో వచ్చి వీరికి అప్పగించారు. దీంతో సంస్థ మహిళలు పోలీసులకు సమాచారంను అందించారు. వెంటనే అందిన సమాచారం మేరకు మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్.గోవిందా రెడ్డి అతని సిబ్బంది కలిసి అట్టి ప్రదేశంకు చేరుకున్నారు. వెంటనే పోలీస్ వారు ఆమెను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని రావడం జరిగినది. చిన్న పాపను శిశు విహార్, హైదరాబాద్ కు సంరక్షణ నిమిత్తం పంపడం జరిగినది. శోభరాణి తో పాటు ఇంకా ఇద్దరు వ్యక్తులు చిన్నపాప అమ్మకానికి సహకరించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.



## ఘనంగా గోదావరి తల్లికి హారతి

**బాసర, మే 22 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి బుధవారం సాయింత్రం గోదావరి నదీ తల్లికి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి నది మొదటి ఘాట్ వద్ద ఆలయ వైదిక బృందం వేద మంత్రాలతో గోదావరికి హారతినిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లంచం కేసులో...
## భైంసా మున్సిపల్ కమిషనర్



**నిర్మల్/భైంసా, మే 22 (నిఘా న్యూస్):** పట్టణంలో బుధవారం ఏసీబీ అధికారుల దాడులు చేశారు. ఈ దాడులలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బిల్ కలెక్టర్ విద్య సాగర్ పట్టుబడ్డాడు. పురాణ బజార్ కు చెందిన రాదేశం ఇల్లుకు అనుమతులు లేవు 30 వేలు ఇవ్వాలని కోరారు. లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి తెలిపారు. లంచానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com